## కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలి

- 9న తొర్రూర్రులో కేటీఆర్ సభకు తరలిరావాలి
- ఆరోగ్యశ్రీ ట్రస్ట్ చైర్మన్ సుధాకర్‌రావు

పెద్దవంగర, అక్టోబర్ 6 : కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలని రాష్ట్ర ఆరోగ్యశ్రీ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ నెమరుగొమ్ముల సుధాకర్‌రావు సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ముఖ్యనాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 9న తొర్రూరు డివిజన్ కేంద్రంలో మంత్రి కేటీఆర్ పర్యటన, బహిరంగ సభ ఉన్నదని, గ్రామాల నుంచి సభకు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో చేపట్టే అభివృద్ధి పనులు వెంటనే పూర్తయ్యేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలోపేతం కావాలన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న పథకాలు దేశంలోని ఏ రాష్ట్రంలో లేవన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ఇన్‌చార్జి గోపాల్‌రావు, మండల అధ్యక్ష, కార్యదర్శులు ఐలయ్య, సంజయ్, పాలకుర్తి దేవస్థాన, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ రామచంద్రయ్యశర్మ, సర్పంచ్‌లు భాస్కర్‌రావు, భీమానాయక్, ఎంపీటీసీలు శ్రీనివాస్, రవీందర్‌నాయక్, నాయకులు శ్రీనివాస్, సుధీర్‌కుమార్, వెంకన్న, సుధాకర్, జ్ఞానేశ్వరచారి, సమ్మయ్య, వీరన్నయాదవ్, సోమయ్య, బుజ్జమ్మ, సీతారాం, షర్ఫొద్దీన్, రవి, వెంకట్రామయ్య, రమేశ్, వీరారెడ్డి, నాయకులు హరీశ్‌యాదవ్, రామ్మూర్తి పాల్గొన్నారు.



ముఖ్యనాయకుల సమావేశంలో మాట్లాడుతున్న సుధాకర్‌రావు

# అభివృద్ధి, సంక్షేమమే శ్రీరామరక్ష

- ప్రతితండా, పల్లెకూ పక్కారోడ్లు
- వచ్చేఎన్నికల్లో బీఆర్ఎస్‌దే ఘనవిజయం
- డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యా నాయక్
- పలు అభివృద్ధి పనుల ప్రారంభం, శంకుస్థాపన

డోర్నకల్/చిన్నగూడూరు,అక్టోబర్ 6 : రాష్ట్రంలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకే శ్రీరామ రక్ష అని, రానున్న ఎన్నికల్లో మనమే గెలుస్తామని డోర్నకల్ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన డోర్నకల్‌లో అగ్నిమాపక కేంద్రాన్ని ప్రారంభించారు. సీరోలు మండలం మోదు గడ్డతండాలో ఆకేరు వాగుపై రూ.20కోట్లతో హై లెవల్ బ్రిడ్జి శంకుస్థాపన చేశారు. మన్నెగూడెంలో రూ.25 లక్షలతో నిర్మించిన పీఏసీఎస్ కార్యాలయం, గోదామును స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ప్రారంభించారు. చిన్నగూడూరు మండలం గుండంరాజుపల్లి నుంచి భీమ్లాతండాకు రూ.2.30కోట్లతో, ఉగ్గంపల్లిలో రూ.6.70కోట్లతో బీటీ రోడ్లకు శంకుస్థాపన చేశారు. ఆయా గ్రామాల్లో ఆడబిడ్డలకు బతుకమ్మ చీరెలు, ఉగ్గంపల్లిలో యువతకు క్రీడాకిట్లను పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి నియోజకవర్గంలో అగ్నిమాపక కేంద్రం ఉండాలనే ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. తండాలు, గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి ప్రభుత్వం రూ.25 కోట్లు మంజూరు చేసిందని, నెల రోజుల్లో పనులు పూర్తవుతాయన్నారు. ఆగస్టు నెలలో సీఎం కేసీఆర్‌ను కలిసి నియోజకవర్గంలో లింకు రోడ్లు, దవాఖానలు, బ్రిడ్జిలు, దేవాలయాల కోసం రూ.200 కోట్లు మంజూరు చేయించినట్లు తెలిపారు. ఇటీవల మంత్రి కేటీఆర్‌ను కలువగా మున్సిపాలిటీ అభివృద్ధికి రూ. 10కోట్లు, మరిపెడ మున్సిపాలిటీకి రూ.10 కోట్లు మంజూరు చేశారని తెలిపారు. గత జనవరిలో నెలలో సీఎం కేసీఆర్ మహబూబాబాద్ పర్యటన సందర్భంగా మున్సిపాలిటీకి రూ. 25కోట్లు ప్రకటించినట్లు తెలిపారు. డోర్నకల్ ప్రజలు అభివృద్ధి పనులకు సహకరించాలని కోరారు. డోర్నకల్, మరిపెడ మున్సిపాలిటీలను సమానంగా చూస్తూ అభివృద్ధి పనులు చేయిస్తున్నట్లు తెలిపారు. మరిపెడలో సీఎం కేసీఆర్ అల్పాహార పథకాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. నియోజకవర్గంలో ఒకటి నుంచి 10వ తరగతి వరకు దాదాపు 20వేల మంది విద్యార్థులకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరుతుందన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే రాష్ట్రం ముందంజలో ఉందన్నారు. నియోజకవర్గంలోని ప్రతితండా, పల్లెలో పక్కారోడ్లు నిర్మించి ఆదర్శంగా నిలిపినట్లు తెపారు. కాంగ్రెస్, బీజేపీ మోసపూరిత వాగ్దానాలతో ప్రజలను మభ్యపెడుతున్నాయని, తెలంగాణ ప్రజలు వారికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘనవిజయం సాధిస్తుందన్నారు. డోర్నకల్‌లో మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న, మహబూబాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కత్తెరసాల విద్యాసాగర్, ఎంపీపీ ధరంసోత్ బాలూనాయక్, జడ్పీటీసీ పొడిశెట్టి కమలారామనాథం, మున్సిపల్ వైస్ చైర్మన్ కేశబోయిన కోటిలింగం, డీఎఫ్‌వో వెంకన్న, కౌన్సిలర్లు శరత్ బాబు, కాలా మౌనికా జైన్, పర్వీన్ సుల్తానా, పీఏసీఎస్ చైర్మన్లు సీతారాంరెడ్డి, చేరెడ్డి భిక్షంరెడ్డి, సర్పంచ్‌లు కొండపల్లి రాధిక, బానోత్ రమేశ్, ఎంపీటీసీలు కొండపల్లి విజయ్‌పాల్‌రెడ్డి, అంగోత్ నీల, మున్సిపల్ కమిషనర్ మున్వర్ అలీ, ఎంపీడీవో చలపతి రావు, తహసీల్దార్ నాగభవాని, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు అజిత్‌మియా, రాంభద్రం, పీఏసీఎస్ వైస్ చైర్మన్ మన్మథరావు, సీఈవో సతీశ్, నాయకులు వెంకటేశ్వర్లు, రామనాథం, సత్తిరెడ్డి, వీరన్న, హనుమ, అనిల్, సతీశ్, శ్రీనివాస్, గౌస్, చిన్నగూడూరులో జడ్పీ వైస్ చైర్మన్ వెంకటేశ్వరరావు, జడ్పీటీసీ మూల సునీత, రైతు బంధు సమితి మండల కో ఆర్డినేటర్ మంగపతిరావు, సర్పంచ్‌లు సలీమా, పూలమ్మ, ఎంపీటీసీలు మమత, ఉదయమ్మ, మండల అధ్యక్షుడు రాంసింగ్, సీనియర్ నాయకులు వెంకటరెడ్డి, మురళీధర్‌రెడ్డి, గ్రామ అధ్యక్షులు ఐలయ్య, కొమిరెల్లి, గంగరాజు పాల్గొన్నారు.




డోర్నకల్‌లో అగ్నిమాపక కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రెడ్యానాయక్

# అల్పాహార పథకం అమోఘం

- అందరికీ సంక్షేమమే బీఆర్ఎస్ లక్ష్యం
- రాష్ట్రానికి కన్నతండ్రి సీఎం కేసీఆర్
- ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్

గూడూరు, అక్టోబర్ 6 : పార్టీలకతీతంగా అందరికీ సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందించడమే తమ లక్ష్యమని, ఈ దిశగా తాము సఫలీకృతమయ్యామని ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని మచ్చర్ల గ్రామంలో ఆయన పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, బతుకమ్మ చీరెలు, యువతకు క్రీడాసామగ్రి పంపిణీ చేశారు. మహిళలకు గృహలక్ష్మి మంజూరు పత్రాలను అందజేసి మాట్లాడారు. ఈ రోజు చరిత్రలో నిలిచిపోయే రోజని, విద్యార్థులకు అల్పాహారం పథకాన్ని రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. గత ప్రభుత్వాల కాలంలో ఏనాడు పేదల గురించి ఆలోచించని ఇతర పార్టీల నాయకులు నేడు సాధ్యం కాని వాగ్దానాలతో మోసం చేసేందుకు వస్తున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఒక ఆరు హామీలతో ముందుకొస్తున్నదని, అవి హామీలు కావు.. మోసాలని ప్రజలు గుర్తుంచుకోవాలన్నారు. తమ ప్రభుత్వం ఇప్పటికే పేద, మధ్య తరగతి వారి కోసం వందల సంఖ్యలో హామీలు నెరవేర్చిందన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న పథకాలు, మంచి పనులే బీఆర్ఎస్ పార్టీకి శ్రీరామరక్ష అని అన్నారు. 46 సంవత్సరాల కాంగ్రెస్, 17 సంవత్సరాల టీపీపీ పాలనలో ఏనాడు పేదల గురించి, కుల వృత్తుల గురించి ఆలోచించలేదని, నేడు సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో గ్రామాలు, పల్లెలు, తండాలు, గూడేలు అభివృద్ధి, సంక్షేమంతో విరాజిల్లుతున్నాయన్నారు. దేశంలోని సంస్థలను అమ్ముకుంటున్న పార్టీకి ఓటేద్దామా.., మూడు గంటల కరెంట్ చాలన్న పార్టీకి ఓటేద్దామా.., మూడు పంటలకు కరెంట్ ఇచ్చే బీఆర్ఎస్‌కు ఓటేద్దామా.. ప్రజలు ఆలోచించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అశోక్‌కుమార్, ఎంపీడీవో రోజారాణి, జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు కాసీం, వైస్ ఎంపీపీ ఆరె వీరన్న, మండల అధ్యక్షుడు వేం వెంకటకృష్ణారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం సంపత్‌రావు, సర్పంచ్‌లు మణిచందన, ముక్కా లక్ష్మణ్‌రావు, మూడు మోహన్, ఉపసర్పంచ్ సుగుణ, ఎంపీటీసీ బోడ కిషన్, ఈసం ప్రసన్న, నాయకులు సురేందర్, జిల్లా యాకయ్య, రహీం, కతార్‌సింగ్, నవీన్, ఎల్లయ్య, శివ పాల్గొన్నారు.



మహిళలకు బతుకమ్మ చీరెలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శంకర్‌నాయక్

## తహసీల్దార్ల బదిలీ

బయ్యారం అక్టోబర్ 6 : జిల్లాలో పనిచేస్తున్న నలుగురు తహసీల్దార్లు శుక్రవారం బదిలీ అయ్యారు. బయ్యారంలో విధులు నిర్వరిస్తున్న భగవాన్ రెడ్డి మహబూబాబాద్‌కు బదిలీకాగా, అక్కడ పనిచేస్తున్న ఇమ్మాన్యుయెల్ బయ్యారానికి బదిలీపై వచ్చి బాధ్యతలు చేపట్టారు. కేసముద్రం తహసీల్దార్ పనిచేస్తున్న నరేశ్ సీరోలుకు బదిలీకాగా, అక్కడ పనిచేస్తున్న దామోదర్ కేసముద్రానికి వచ్చారు. అదేవిధంగా కేసముద్రంలో డిప్యూటీ తసీల్దార్‌గా పనిచేస్తున్న సాంబశివుడు పదోన్నతిపై ఖమ్మం జిల్లాకు బదిలీ అయ్యారు. తొర్రూరు ఆర్డీవో కార్యాలయంలో డీటీగా పనిచేస్తున్న రంజిత్ హనుమకొండ జిల్లాకు బదిలీపై వెళ్లారు.

## 17 నుంచి రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులు

హసన్‌పర్తి, అక్టోబర్ 6: ఈనెల 17 నుంచి 19 వరకు హసన్‌పర్తిలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు మణికంఠరెడ్డి, పుట్ట లక్ష్మణ్ ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరిస్తూ విద్యార్థి వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందన్నారు. జిల్లాకు నవోదయ పాఠశాల, కేంద్రీయ విద్యాలయాలు, ఐఐటీ, ఐఐఎం వంటి అనేక విద్యాసంస్థలు రాష్ట్రానికి కేటాయించకుండా తెలంగాణ విద్యార్థులపై కక్ష్య పూరితంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు.

## గుడుంబా స్థావరాలపై దాడులు

ములుగురూరల్, అక్టోబర్6: మండలంలోని మాన్సింగ్ తండాలోని గుడుంబా తయారీ కేంద్రాలపై శుక్రవారం పోలీసు లు దాడులు చేశారురు. ముగ్గురు వ్యక్తుల నుంచి 12లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకొని 500 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసినట్లు ములుగు ఎస్సై-2 రామకృష్ణ తెలిపారు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

RENT



★వరంగల్ బీటుబజార్ అయ్యగారి దొడ్డి ఎదురు గల్లీలో గ్రౌండ్ ఫ్లోర్‌లో 2,000 Sft. గలది. కిరాయికి ఇవ్వబడును. ఆఫీసులకు, షాపులకు, గోదాములకు అనువైనది. సంప్ర: 9700386212. NTW-321567

PLOT FOR SALE



★మీ పిల్లల బంగారు భవిష్యత్తు కొరకు... 1 గుంట భూమి 2 లక్షలు మాత్రమే (121 గజాలు). యాదాద్రి దగ్గర... ఆలేరు వద్ద. అతి తక్కువ ప్లాట్లు కలవు. Cont: 8008091512. స్పాట్ రిజిస్ట్రేషన్. NT-317956

★హైదరాబాద్, హయత్‌నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహెడ, జనచైతన్య, బాటసింగారం శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును/ అమ్మబడును, నో Brokers. Ph: 9666912111, 7995005999. NT-318030

WANTED

jobs Apply Now!

★రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844. NT-310380

★RRR కు దగ్గరలో DTCP Approved Layout @ 4999/-. Company లో పనిచేయుటకు Marketing Directors Part Time/ Full Time, Salaried Free-lancers కావలెను. Cont: 8712379382, 9391665516. NT-318390

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA
9182777563
9182777618
9182777213

WARANAGAL
9182777556
9182777557
9182777558

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565